# గృహ భద్రత ఉపకరణాలకు ఆదరణ

## మార్కెట్ విలువ రూ.350 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: ఇప్పుడిప్పుడే దేశంలో సీసీ కెమేరాల వంటి గృహ భద్రత ఉపకరణాలకు ఆదరణ లభిస్తోందని గోద్రేజ్ సెక్యూరిటీస్ సొల్యూషన్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మెహెర్నోష్ పిథవల్లా తెలిపారు. గోద్రేజ్ అండ్ బాయిస్‌లో గోద్రేజ్ సెక్యూరిటీస్ ఒక భాగం. సంఘటిత రంగంలో గృహ భద్రత ఉత్పత్తిల మార్కెట్ రూ.300-350 కోట్ల వరకూ ఉందని, విస్తృతి రేటు 3 శాతమే ఉన్నందున భవిష్యత్తులో ఆకర్షణీయంగా పెరగనుందని చెప్పారు. ఇందులో రూ.230 కోట్ల విక్రయాలు తమవేనన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ విక్రయాలు రూ.280 కోట్లకు పెరగగలవని అంచనా వేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో చెప్పారు. వైఫై ఆధారిత కొత్త సీసీ కెమేరాలను మార్కెట్‌లోకి విడుదల చేయనున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం భద్రతకే కాక ఇంట్లో చిన్న పిల్లలు, వృద్ధులను పర్యవేక్షించడం వంటి అనేక అవసరాలకు సీసీ కెమేరా ఉపయోగపడతాయని, యాప్ ఆధారంగా ఇంట్లో ఏం జరుగుతుందో మొబైల్‌ఫోన్‌లో చూడొచ్చని చెప్పారు. ధర రూ.5,500 నుంచి రూ.9,900 వరకూ ఉంటుందన్నారు.